News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :291 | ఖమ్మం | మంగళవారం డిసెంబర్ 2, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మీ ఓటే వెలుగులు నింపుతోంది



- పాలమూరును దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం
- పదేళ్లలో కేసీఆర్ ఏ ప్రాజెక్టూ పూర్తిచేయలేదు
- అభివృద్ధిని కాంక్షించేవాళ్లను సర్పంచులుగా ఎన్నుకోండి
- మక్తల్ ప్రజాపాలన-ప్రజావిజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..



## విద్యతోనే గుణవంతులు.. శ్రీమంతులు

నాణ్యమైన విద్య అందని వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే 90% మంది ఉన్నారు. ప్రతి పేద విద్యార్థికి మంచి బోధన అందాలని నియోజకవర్గానికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నాం. విద్యతోనే గుణవంతులు... శ్రీమంతులు అవుతారు. రాష్ట్రం గొప్పదనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటేందుకు తెలంగాణ గ్లోబల్ సమిట్ నిర్వహిస్తున్నాం. - సీఎం రేవంత్‌రెడ్డి

## ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..

### 14 బిల్లులతో సిద్ధమైన కేంద్రం

- 11 గంటలకు ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు
- డిసెంబర్ 19 వరకు కొనసాగనున్న సమావేశాలు
- కొత్త ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ అధ్యక్షతన తొలిసారిగా రాజ్యసభ



పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమైన వెంటనే, ఇటీవల మరణించిన సభ్యులకు ఉభయ సభలు సంతాపం ప్రకటించాయి. ఈ సమావేశాల్లో 14 కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవ్వగా, పలు ప్రజా సమస్యలపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు విపక్షాలు వ్యూహాలు సిద్ధం చేశాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్, ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు, అణు ఇంధనం,

వివరాలు 2లో..

## సభలో డ్రామాలు వద్దు...

### పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు విపక్షాలకు ప్రధాని మోదీ హితవ

- పార్లమెంటులో డ్రామాలు కాకుండా విధానాలపై చర్చ జరగాలన్న ప్రధాని
- విపక్షాలు ఓటమి బాధ నుంచి బయటపడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన
- కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించాలని వ్యాఖ్యలు
- భారత్ ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక ప్రగతిని ప్రపంచం గమనిస్తోందని వెల్లడి



వివరాలు 2లో..

## ఇకపై కొత్త ఫోన్లలో ఈ ప్రభుత్వ యాప్ తప్పనిసరి!





- కొత్త స్మార్ట్‌ఫోన్లలో 'సంచార్ సాథీ' యాప్ తప్పనిసరి
- ఈ యాప్‌ను వినియోగదారులు డిలీట్ చేయడం సాధ్యం కాదు
- సైబర్ నేరాలు, ఫోన్ల దొంగతనాలను అరికట్టడమే లక్ష్యం
- డిసెంబర్ 1 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి
- యాపిల్ వంటి సంస్థల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం

వివరాలు 2లో..

## పాకిస్తాన్‌లో పెను సంక్షోభం

### కనిపించని షెహబాజ్ షరీఫ్.. మునీర్ పదోన్నతి ఆలస్యం..



పాకిస్తాన్ మరోసారి అత్యంత ప్రమాదకరమైన రాజకీయ ప్రతిష్టంభనలో కూరుకుపోయింది. జనరల్ అసిమ్ మునీర్‌ను దేశ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ గా అధికారికంగా నియమించే నోటిఫికేషన్ జారీలో ఆలస్యం ఇప్పుడు పూర్తిస్థాయి రాజకీయ సంక్షోభానికి దారితీసింది. సాధారణంగా ఇది ఒక సాధారణ ప్రభుత్వ ప్రక్రియ కావాల్సి ఉండగా.. ప్రస్తుతానికి ఇది

వివరాలు 2లో..

## 50 వేల కోట్ల స్కామ్ బయట పెట్టా..

### అందుకే నన్ను టార్గెట్ చేస్తున్నారు



రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రంలో రూ.50 వేల కోట్ల స్కాంను బయటపెట్టినందుకే తనను టార్గెట్ చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. థర్మల్ విద్యుత్ ను తగ్గిస్తామని చెప్పి కొత్త ప్లాంటు ఎందుకు కడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కమీషన్ల కోసమే కొత్త థర్మల్ ప్లాంట్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. రూ.10,800 కోట్లతో జెన్కో డీపీఆర్ ఇచ్చింది వాస్తవం కాదా.?

వివరాలు 2లో..

## ఐఏఎస్‌ల పోస్టుల్లో.. ఐపీఎస్‌ల నియామకమేంటి?

### వివరణ ఇవ్వమంటూ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



ఐఏఎస్ అధికారులకు చెందిన పోస్టుల్లో ఐపీఎస్ అధికారులను నియమించడంపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి సోమవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ కార్యదర్శి హోదా పోస్టుల్లో ఐపీఎస్ అధికారులను నియమిస్తూ సెప్టెంబరు 26న ప్రభుత్వం

వివరాలు 2లో..

## 330 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు షురూ

### ఫలించిన మంత్రి తుమ్మల చర్చలు



జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలుపై నెలకొన్న ప్రతిష్ఠంభన తొలగిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా సీసీఐ నోటిఫై చేసిన మొత్తం 330 మిల్లుల్లో సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. భారత పత్తి సంస్థ (సీసీఐ) విధించిన కొత్త నిబంధనల కారణంగా ఇంతకాలం వీటి కొనుగోళ్లకు అనుమతులు లభించలేదు. దీనిపై జిన్నింగ్ మిల్లర్స్ అసోసియేషన్ గతంలో సమ్మెకు దిగింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర మంత్రులతో పాటు సీసీఐ సీఎండీతో చర్చలు జరిపారు. సీసీఐ నుంచి సానుకూల స్పందన రావడంతో అన్ని మిల్లుల్లో కొనుగోళ్లకు అనుమతులు లభించాయి. సమస్య పరిష్కారంలో మంత్రి తుమ్మల చూపిన చొరవతో రైతులకు, తమకు మేలు జరిగిందని జిన్నింగ్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు సీసీఐ రాష్ట్రంలో మొత్తం 4.03 లక్షల టన్నుల పత్తిని సేకరించింది.

## ఏపీలో వణుకు పుట్టిస్తున్న కొత్త వ్యాధి..

### 1317 కు చేరిన స్క్రబ్ టైఫస్ కేసులు




ఏపీలో కొత్త పురుగు వ్యాధి వణుకు పుట్టిస్తోంది. స్క్రబ్ టైఫస్ అనే పురుగు కుట్టడం ద్వారా వచ్చే ఈ వ్యాధి శ్రీకాకుళంలో మొదలై క్రమక్రమంగా రాష్ట్రమంతా వ్యాపిస్తోంది. సోమవారం ( డిసెంబర్ 1 ) నాటికి స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసుల సంఖ్య 1317 కు చేరినట్లు సమాచారం. అంతే కాకుండా ఈ వ్యాధి బారిన పడి విజయనగరానికి చెందిన మహిళ ఇవాళ మృతి చెందడంతో భయాందోళనకు గురవుతున్నారు జనం. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన మహిళ గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా ఆమెకు స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు వైద్యులు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది మహిళ.స్క్రబ్ టైఫస్ క్రమక్రమంగా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు వ్యాపితుండటంతో భయాందోళనకు గురవుతున్నారు జనం. చిత్తూరులో 379, , కడపలో 94, నెల్లూరులో 86, అనంతపురంలో 68, తిరుపతిలో 64, విజయనగరంలో 59, కాకినాడలో 141, విశాఖపట్నంలో 123 కర్నూలులో 42, అనకాపల్లిలో 41, శ్రీకాకుళంలో 34, అన్నమయ్యలో 32, గుంటూరులో 31, నంద్యాలలో 30 కేసులు నమోదైనట్లు తెలిపింది వైద్య ఆరోగ్య శాఖ.
స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణ అయితే...

వివరాలు 2లో..

## రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీ

### ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

### హైదరాబాద్‌లో కోవాసాంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

తెలంగాణ యువతలో కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యాలను పెంచేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేస్తున్నామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న ఇంజినీర్లు, విద్యార్థులకు అధునాతన సాఫ్ట్‌వేర్ శిక్షణ అందించేందుకు ఇది తోడ్పడుతుందని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లో కోవాసాంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

వివరాలు 2లో..



# మీ ఓటే వెలుగులు నింపుతోంది

అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు మీరు ఓటేసి గెలిపిస్తే... అదే అభయహస్తమై మీ జీవితాల్లో, రాష్ట్రంలో వెలుగులు నింపుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన వనపర్తి జిల్లా ఆత్మకూరు, నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఆత్మకూరు, అమరచింత పురపాలక సంఘాల పరిధిలో రూ.151.92 కోట్ల అభివృద్ధి పనులు, రూ.121.92 కోట్లతో జూరాల ప్రాజెక్టు దిగువన హైలెవల్ వంతెన నిర్మాణానికి.. రూ.82.32 కోట్లతో మక్తల్-నారాయణపేట రోడ్డు, మక్తల్ పట్టణ పరిధిలో రూ.118.82 కోట్లతో చేపట్టనున్న పలు పనులకు శంకుస్థాపన చేశారు. మక్తల్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రజావిజయోత్సవ సభలో ప్రసంగించారు. "రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పులున్నా.. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నాం. రైతులకు రూ.21 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశాం. రెండేళ్లలో అన్నదాతలకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశాం. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశాం. వందేళ్లలో తేల్చని కులగణన చేసి 56% బీసీలు ఉన్నట్లు గుర్తించాం. ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. రాష్ట్ర ప్రజలతోపాటు పాలమూరు జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేలను నిండు మనసుతో మీరు ఆశీర్వదించడంతోనే ముఖ్యమంత్రినై మీ ముందు నిలుచున్నా.

**కేసులతో పనులు జరగకుండా ఆపారు**

ఆనాడు రాష్ట్ర ఉద్యమ సమయంలో కేసీఆర్ వలసొచ్చి పోటీ చేస్తే ఈ గడ్డ ఆదరించింది. కానీ, పాలమూరుకు ఆయన ఏమీ చేయలేదు. పదేళ్లు ముఖ్యమంత్రిగా సాగునీటి ప్రాజెక్టులకు రూ.2 లక్షల కోట్లు కేటాయించినా... మక్తల్‌లోని సంగంబండ ప్రాజెక్టు కాలువకు అడ్డొచ్చిన బండను పగలకొట్టేందుకు రూ.12 కోట్లు ఇవ్వలేదు. కేఎల్ఐ, పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, భీమా ఇలా ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం జీవోను పక్కన పెట్టారు. మా ప్రభుత్వం రాగానే పనులు మొదలు పెట్టాలని ప్రయత్నిస్తే కోర్టులో కేసులేసి ఏడాదిన్నర పాటు పనులు జరగకుండా ఆపారు. ఏ రైతుకూ నష్టం కలగకుండా ఎకరాకు రూ.20 లక్షల పరిహారమిచ్చి 96% మందిని ఒప్పించి భూసేకరణ చేపట్టాం. యువత గుంపులు కట్టి రెండేళ్లలో పనులు పూర్తి చేసుకోండి. నిధులిచ్చే బాధ్యత నాది. పాలమూరును దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం. తెలంగాణను 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం. వచ్చే సర్పంచి ఎన్నికల్లో కాళ్లల్లో కట్టెలు పెట్టేవాళ్లను కాకుండా.. అభివృద్ధిని కాంక్షించే మంచి వారిని ఎన్నుకోవాలి. నా వద్దకు, మంత్రుల వద్దకు వచ్చి పనులు చేయించుకునే వారిని ఎన్నుకోండి. మీ గ్రామాలను అభివృద్ధి చేసుకోండి. నిధులిచ్చే బాధ్యత నాది" అని అన్నారు.

**గొప్ప లక్ష్యాలు సాధించబోతున్నాం**
**-మంత్రి రాజనర్సింహ**

సీఎం రేవంత్‌రెడ్డి దార్శనికతతో ఉపాధి, వ్యవసాయం, టూరిజం, సేవ తదితర రంగాల్లో గొప్ప లక్ష్యాలు సాధించబోతున్నామంటూ పాలమూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. మరో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. రూ.5 వేల కోట్లతో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మించి సీఎం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చబోతున్నారని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను రెఫరెండంగా ప్రకటించి ఫలితం వెలువడేసరికి కేసీఆర్, కేటీఆర్ మొహం చాటేశారని ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. జూరాల వద్ద బ్రిడ్జి నిర్మించి నడిగడ్డతో పాటు మక్తల్ ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఈర్లపల్లి శంకర్, రాజేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వంశీకృష్ణ, అనిరుధ్‌రెడ్డి, బాలల హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై కొత్త ఫోన్లలో ఈ ప్రభుత్వ యాప్ తప్పనిసరి!

దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో 'సంచార్ సాథీ' అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలని మొబైల్ తయారీ కంపెనీలను ఆదేశించింది. ముఖ్యంగా, ఈ యాప్‌ను వినియోగదారులు తమ ఫోన్ల నుంచి తొలగించడం (డిలీట్ చేయడం) సాధ్యం కాదు. ఈ మేరకు కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు 'రాయిటర్స్' వార్తా సంస్థ తన కథనంలో వెల్లడించింది.సైబర్ మోసాలు, ఫోన్ చోరీలు, ఐఎంఈఐ (%×వీజు×%) నంబర్ల ట్యాంపరింగ్ వంటి సమస్యలను ఎదుర్కోవడానికి కేంద్రం ఈ ఏడాది జనవరిలో 'సంచార్ సాథీ' పోర్టల్‌ను, యాప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్లను సులభంగా ట్రాక్ చేయవచ్చు. ఇప్పటివరకు ఈ యాప్ సహాయంతో సుమారు 7 లక్షల చోరీ ఫోన్‌లను గుర్తించి బ్లాక్ చేశారు. ఈ యాప్ సైబర్ దాడుల నుంచి వినియోగదారులను హెచ్చరించడంతో పాటు, అనధికారిక యాక్సెస్‌ను కూడా నిరోధిస్తుంది.

కొత్త ఆదేశాల ప్రకారం, 2025 డిసెంబర్ 1 నుంచి తయారయ్యే అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో ఈ యాప్‌ను డిఫాల్ట్‌గా అందించాల్సి ఉంటుంది. ఇప్పటికే మార్కెట్‌లోకి వచ్చిన ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా దీన్ని ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. ఈ మార్పులను అమలు చేయడానికి మొబైల్ కంపెనీలకు 90 రోజుల సమయం ఇచ్చారు.

అయితే, ప్రభుత్వ నిర్ణయంపై యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా యాపిల్ వంటి సంస్థలు తమ ఆపరేటింగ్ సిస్టమ్‌లో థర్డ్-పార్టీ యాప్‌లను డిఫాల్ట్‌గా చేర్చడానికి ఇష్టపడవు. గతంలో ఇలాంటి ప్రతిపాదనలను వ్యతిరేకించిన దాఖలాలు ఉన్నాయి. ఈ యాప్ ద్వారా సైబర్ నేరాలు 20 నుంచి 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీ

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోడింగ్, ఇతర ప్లాట్‌ఫారాల్లో పనిచేస్తున్న వారు ఏఐ నైపుణ్యాలను పెంచుకోక తప్పని పరిస్థితి నెలకొందన్నారు. వారందరికీ ఏఐ యూనివర్సిటీ తగిన విధంగా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.

**అమెరికా, చైనా, సింగపూర్ లక్షణాలన్నీ హైదరాబాద్‌లో**

టెక్నాలజీ అంటే సిలికాన్ వ్యాలీ (అమెరికా), ఉత్పత్తి కేంద్రంగా చైనా, సుపరిపాలన ఉన్న దేశంగా సింగపూర్ గుర్తింపు పొందాయని.. ఈ మూడు లక్షణాలున్న నగరంగా హైదరాబాద్ రూపొందుతోందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో

ఇప్పటికే 50కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జీసీసీ) హైదరాబాద్‌కు వచ్చాయని, మార్చి చివరికి వీటి సంఖ్య 100కు చేరుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకింగ్, ఐటీ కంపెనీలతో పాటు ఆతిథ్య రంగంలో ఉన్న సంస్థలూ జీసీసీల ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయన్నారు.

**2028 నాటికి 3 వేల మంది నిపుణులు**

ఏజెంటిక్ ఏఐకి ప్రపంచ వ్యాప్తంగా గిరాకీ పెరుగుతోందని కోవాసాంట్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సీవీ సుబ్రమణ్యం తెలిపారు. తమ సంస్థలో అంతర్జాతీయంగా 500 మందికి పైగా ఏఐ ఇంజినీర్లు పనిచేస్తున్నారని, వీరి సంఖ్య 2028కి 3,000కు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఇందులో హైదరాబాద్‌లోనే 2,500 మంది ఉంటారని తెలిపారు. ఇప్పటి వరకు రూ.180 కోట్ల పెట్టుబడులు పెట్టామని, విస్తరణకు అనుగుణంగా ఈ మొత్తం పెంచుతామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.150 కోట్ల ఆదాయాన్ని ఆర్జించామని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో పలు విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేస్తున్నామని, ప్రాంగణ ఎంపికలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌లో పెను సంక్షోభం

- మొదటి పేజి తరువాయి

అపూర్వమైన ఉద్రిక్తతకు కేంద్ర బిందువుగా మారింది. ఈ కీలక సైనిక పత్రంపై సంతకం చేయాల్సిన ముఖ్యమంత్రి షెహబాజ్ షరీఫ్ ఆకస్మికంగా అదృశ్యం కావడంతో పరిస్థితి మరింత జఠిలమైంది. మీడియా నివేదికల ప్రకారం ఈ ఆలస్యం కేవలం సాంకేతిక లోపం కాదని, పాకిస్తాన్ అధికార నిర్మాణంలో ఉన్న లోతైన సంక్షోభానికి సంకేతంగా తెలుస్తోంది.దాయాది దేశంలో కొత్తగా సృష్టించబడిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ పదవి.. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ నియంత్రణను ఒకే గొడుగు కింద కేంద్రీకరిస్తుంది. ఇది గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత విస్తృతమైన అధికారాన్ని ఆసిమ్ మునీర్‌కు కట్టబెడుతుంది. మునీర్ ఇప్పటికే రెండింతల సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభించినప్పటికీ.. ప్రభుత్వం ఆయన నియామకాన్ని లాంఛనంగా ప్రకటించకపోవడంతో ఆయన "పరిపాలనా పరమైన సందిగ్ధత"లో ఉన్నారు.

అసిమ్ మునీర్ చీఫ్ అవునా కాదా అనే విషయం సైన్యానికి కూడా ఖచ్చితంగా తెలియదని మాజీ %చీూాదీ% సభ్యుడు తిలక్ దేవషేర్ చెప్పారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్ కావాలనే %జణఖీ% నోటిఫికేషన్ జారీ చేయకుండా తప్పించుకుంటున్నారని దేవషేర్ వ్యాఖ్యానించారు. అయితే షెహబాజ్ షరీఫ్ నోటిఫికేషన్‌కు ముందు ఇస్లామాబాద్ నుంచి "అదృశ్యం" కావడంపై అనేక ఊహాగానాలు చెలరేగుతున్నాయి. మునీర్ కి అధికారం కట్టబెట్టడం ప్రధాని షరీఫ్ కి ఇష్టం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

షెహబాజ్ వెనుకడుగు వేయడానికి బలమైన కారణం ఉంది. %జణఖీ% పదవి సైనిక పరిపాలనను సమూలంగా మారుస్తుంది. భవిష్యత్తులో పౌర పర్యవేక్షణను నియంత్రిస్తుంది. ఈ నోటిఫికేషన్‌పై సంతకం చేస్తే, సైన్యం దీర్ఘకాలిక ఆధిపత్యాన్ని షెహబాజ్ తన చేతుల్తో సుస్థిరం చేసినట్లవుతుంది. ఇప్పటికే పరిమిత అధికారం ఉన్న షెహబాజ్..

ఈ ఉచ్చు గురించి పూర్తిగా తెలుసుకుని ఉంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆలస్యం ఇప్పటికే "ప్రధాన సైనిక నాయకత్వ సంక్షోభానికి" దారితీసింది. అక్కడి ప్రజలు కూడా భవిష్యత్తులో తాము సైనిక పాలనలోకి జారుకుంటామని ఆందోళన చెందుతున్నారు. మునీర్ దూకుడు స్వభావం కారణంగా షరీఫ్ సంతకం చేస్తే కేవలం ఒక తూతూమంత్రపు పాలకుడిగా మారే ప్రమాదం కూడా ఉంది. మునీర్ సైన్యాన్ని కూడా రెచ్చగొట్టొచ్చని భయాలు పెరుగుతున్నాయి పాకిస్థాన్ లో.

# ఐఏఎస్‌ల పోస్టుల్లో.. ఐపీఎస్‌ల నియామకమేంటి?

- మొదటి పేజి తరువాయి

జారీ చేసిన జీవో 1342ను సవాలు చేస్తూ సికింద్రాబాద్‌కు చెందిన న్యాయవాది వి.శ్రీకాం త్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సూరేపల్లి నంద విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపి స్తూ ఐఏఎస్ క్యాడర్ అధికారులు నిర్వహిం చాల్సిన విధుల్లో ఐపీఎస్ అధికారులను నియమించడం క్యాడర్ నిబంధనలకు విరుద్ధమ న్నారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్, ఎక్స్‌అఫిషియో ముఖ్య కార్యదర్శిగా స్టీఫెన్ రవీంద్ర, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కమిషనర్ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్, హోంశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సి.వి.ఆనంద్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రస్తుతం ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, శాఖాపరమైన చర్యల నిమిత్తం నివేదిక రూపొందిస్తే ఆ శాఖకు చెందిన అధికారి ఉన్న హోంశాఖకే పంపాల్సి వస్తుందన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి జీవో 1342 జారీపై కౌంటరు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేశారు.

## ఏపీలో వణుకు పుట్టిస్తున్న కొత్త వ్యాధి..

- మొదటి పేజి తరువాయి

యాంటీబయాటిక్స్ వాడకంతో వ్యాధి నయం అవుతుందని, వ్యాధి లక్షణాలు కనపడగానే నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు అధికారులు. ఈ వ్యాధి లార్వల్ మైట్స్ అనే పురుగు కుట్టడం ద్వారా వస్తుందని చెబుతున్నారు వైద్యులు. ఇలాంటి పురుగులు ఎక్కువగా వ్యవసాయ భూములు కొండా ప్రాంతాల్లో ఉంటాయని.. అపరిశుభ్రమైన పరిసరాలు, చెత్త, పనికిరాని మొక్కలు, మురుగు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో స్క్రబ్ టైఫస్ పురుగు ఉంటుందని చెబుతున్నారు. శీతాకాలంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. మూడేళ్ళ కిందట కూడా శ్రీకాకుళం జిల్లాలో ఈ వ్యాధి సోకినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ వ్యాధి పట్ల అప్రమత్తమైన అధికారులు పారిశుధ్య చర్యలు చేపట్టి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో స్క్రబ్ టైఫస్ నియంత్రణలోకి వచ్చినట్లు తెలిపారు.

## సభలో డ్రామాలు వద్దు... పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు విపక్షాలకు ప్రధాని మోదీ హితవు

పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సభలో డ్రామాలు వద్దని, దేశానికి అవసరమైన 'డెలివరీ' (ఫలితాలు) పైనే దృష్టి పెట్టాలని సోమవారం స్పష్టం చేశారు. నినాదాలు చేయడానికి బయట చాలా వేదికలు ఉన్నాయని, పార్లమెంటును మాత్రం విధాన రూపకల్పనకు పరిమితం చేయాలని ఆయన గట్టిగా సూచించారు. సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా ఎదుట మాట్లాడిన ప్రధాని, ఫలవంతమైన చర్చలు జరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.ఈ శీతాకాల సమావేశాలు కేవలం ఒక సంప్రదాయం కాదని, దేశాన్ని శరవేగంతో ప్రగతి పథంలో నడిపించే ప్రయత్నాలకు కొత్త శక్తినిచ్చే మార్గమని ప్రధాని అన్నారు. "భారతదేశం ప్రజాస్వామ్య స్ఫూర్తితో జీవిస్తోంది. ఇటీవలి బీహార్ ఎన్నికల్లో భారీగా పోలైన ఓటింగ్, ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని బలపరిచింది. ప్రజాస్వామ్యం ద్వారా ఫలితాలు సాధించగలమని భారత్ నిరూపించింది. ప్రపంచం మన ప్రజాస్వామ్య, ఆర్థిక వ్యవస్థల బలాన్ని నిశితంగా గమనిస్తోంది" అని ఆయన వివరించారు.విపక్షాల వైఖరిని ప్రధాని తీవ్రంగా తప్పుబట్టారు. "దేశం కోసం పార్లమెంటు ఏం ఆలోచిస్తోంది, ఏం చేయాలనుకుంటోంది అనే దానిపై ఈ సమావేశాల్లో దృష్టి సారించాలి. ఇటీవలి ఎన్నికల ఓటమి బాధ నుంచి విపక్షాలు బయటకు వచ్చి, తమ బాధ్యతను నిర్వర్తించాలి. కానీ దురదృష్టవశాత్తూ కొన్ని రాజకీయ పార్టీలు తమ ఓటమిని అంగీకరించలేకపోతున్నాయి" అని మోదీ విమర్శించారు. బీహార్ ఎన్నికలు ముగిసి రోజులు గడిచినా, వారి మాటలు వింటుంటే ఓటమి బాధ ఇంకా వదిలినట్టు లేదని ఆయన ఎద్దేవా చేశారు.సభలో కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలకు మాట్లాడే అవకాశం లభించడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "తొలిసారి ఎన్నికైన వారు, యువతరం ఎంపీలు సభలో మాట్లాడలేకపోతున్నారు. తమ ప్రాంత సమస్యలను వినిపించలేకపోతున్నారు. దేశాభివృద్ధికి అనుకూలంగా మాట్లాడినా వారిని అడ్డుకుంటున్నారు. వారికి అవకాశం కల్పించడం మనందరి బాధ్యత" అని ఆయన అన్నారు."డ్రామాలు చేయడానికి చాలా చోట్లున్నాయి, ఎవరైనా అక్కడ చేసుకోవచ్చు. కానీ ఇక్కడ జరగాల్సింది డెలివరీ, డ్రామా కాదు. నినాదాలు చేయడానికి దేశం మొత్తం ఉంది. ఎక్కడ ఓడిపోయారో అక్కడ నినాదాలు చేశారు, రేపు ఎక్కడ ఓడిపోతారో అక్కడ కూడా చేయొచ్చు. కానీ పార్లమెంటులో మాత్రం విధానాలపైనే దృష్టి పెట్టాలి" అని ప్రధాని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో నెగిటివిటీ పనికొస్తుందేమో గానీ, దేశ నిర్మాణానికి సానుకూల దృక్పథమే అవసరమని ఆయన హితవు పలికారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ప్రజా వ్యతిరేకత కారణంగా సొంత రాష్ట్రాల్లో పర్యటించలేని స్థితిలో ఉన్నాయని, అలాంటి పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.పి. రాధాకృష్ణన్‌కు ప్రధాని అభినందనలు తెలిపారు.

## ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..

- మొదటి పేజి తరువాయి

కార్పొరేట్, బీమా, జాతీయ రహదారుల సవరణ వంటి ముఖ్యమైన బిల్లులను సభ ముందుకు తీసుకురానుంది. వీటి ద్వారా పలు సంస్కరణలు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.మరోవైపు, కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు, ఢిల్లీలో జరిగిన పేలుడు, జాతీయ భద్రత, పెరుగుతున్న కాలుష్యం, రైతులకు కనీస మద్దతు ధర వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. ఈ క్రమంలో, ఓటర్ల జాబితా సవరణపై చర్చించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది.కాగా, కొత్త ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్ అధ్యక్షతన రాజ్యసభ సమావేశాలు జరగడం ఇదే తొలిసారి. డిసెంబర్ 19 వరకు జరగనున్న ఈ సమావేశాలు మొత్తం 15 రోజుల పాటు కొనసాగుతాయి.

## 50 వేల కోట్ల స్కామ్ బయట పెట్టా..

- మొదటి పేజి తరువాయి

అని ప్రశ్నించారు. ఎన్టీపీసీ వాళ్లు రూ. 4.12 పైసలకు యూనిట్ ఇస్తామంటే ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు .ఎన్టీపీసీ 2400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నించారు హరీశ్. రామగుండం కొత్త థర్మల్ ప్లాంట్ తో రోజూ ప్రజలపై రూ. 9 కోట్ల భారం పడుతుందని చెప్పారు హరీశ్ . 25 ఏండ్లకు కొత్త ప్లాంట్ తో ప్రజలపై రూ. 82 వేల కోట్ల భారం పడుతుందన్నారు. తక్కువ ధరకు వచ్చే విద్యుత్ ను ఎందుకు వద్దంటున్నారని ప్రశ్నించారు. రూ.82 వేల కోట్ల భారం ప్రజలెందుకు భరించాలన్నారు హరీశ్. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే కరెంట్ లో ఈ దుస్థితి వచ్చిందన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని హరీశ్?రావు ఆరోపించారు. ఇప్పటికే ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా కొత్త డిస్కమ్ ఎందుకని ప్రశ్నించారు. "కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లోనే రేవంత్ యాక్షన్? చేస్తున్నారు. కమీషన్లను దండుకునేందుకే ఇలాంటి స్కామ్‌లకు తెరదీశారు. అండర్ గ్రౌండ్ కేబుల్స్, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజీ కరెంట్ సహా ఇంటర్?స్టేట్ స్కామ్‌నూ త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతాం" అని తెలిపారు.

## జర్నలిస్టు సమస్యలపై టి.యు.డబ్ల్యు.జె పిలుపుకు మద్దతుగా టి. జే. ఏ.

● టి. జే. ఏ.నల్గొండ జిల్లా అధ్యక్షుడు గంజి వాసుదేవ్



**01-12-2025, సి కే న్యూస్, నల్గొండ జిల్లా ప్రతినిధి :** ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు,తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సలహాదారు ఉప్పల లక్ష్మణ్ సూచన మేరకు టిజేఏ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి వెంకటరమణారావు, రాష్ట్ర కార్యదర్శి ఘోరీ, ఎన్ యూ జే ఐ ఉపాధ్యక్షుడు రాజేంద్రనాథ్ లు ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు సమాచార శాఖ కార్యాలయంలో వివిధ జర్నలిస్టు సమస్యలపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ చేయనున్న ధర్నాకు మద్దతుగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి జే ఏ) కూడా పాల్గొంటుందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్ ,హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్, బస్ పాసులు,ట్రైన్ పాసులు,ఇండ్ల స్థలాలు, ఇండ్లు తదితర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం లభించాలని టి యూ బ్ల్యూ జే చేయతలపెట్టిన ధర్నాకు టి జే ఏ సంపూర్ణ మద్దతు ఇస్తుందని టి. జే. ఏ.

నల్గొండ జిల్లా అధ్యక్షుడు గంజి వాసుదేవ్ అన్నారు. ఈకార్యక్రమంలో నల్గొండ జిల్లా లోని అన్ని మండలాల

టి. జే. ఏ.అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం అన్ని యూనియన్ లు కలిసి పోరాటాలు చేసినప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కరించబడతాయి.

## ఎన్, పి సి సుబ్బారావు పదవి విమరణ...

● ఎస్ పి సి ఆఫీస్ లో సుబ్బారావుకి సెక్యూరిటీ అధికారుల ఘన సన్మానం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 01:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ఎస్ అండ్ పి సి లో విధులు నిర్వహిస్తున్న సుబ్బారావు పదవి వివరణ సన్మానం జరిగింది. కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ ఆధ్వర్యంలో సెక్యూరిటీ కార్యాలయం ఫైంక్ లైన్లో సుబ్బారావుకు పదవి విరమణ సందర్భంగా ఘన సన్మానం. వివరాల్లోకెళ్తే సెక్యూరిటీ గార్డ్ సుబ్బారావు 10 నవంబర్1964 లో పుల్లయ్య. గంగమ్మ దంపతులకు పశ్చిమగోదావరి జిల్లా సత్యవరం గ్రామంలో జన్మించినారు. పదో తరగతి వరకు చదివారు. అనంతరం 28 అక్టోబర్ 1983 నుండి ఒకటి జనవరి 2003 వరకు సుమారు 19 సంవత్సరాల రెండు నెలలు మిలటరీ నందు పని చేసినారు. అనంతారము సెక్యూరిటీ గార్డ్ గా కంపెనీలో 15 జనవరి 2008వ సంవత్సరం మందమర్రిలో చేరి 2011 సంవత్సరంలో బదిలీ అయ్యి ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్ కొత్తగూడెం ఏరియాకు వచ్చినారు. ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ నందు సెక్యూరిటీ గార్డ్ గా పని చేయు నవంబర్ 30 2025 వరకు 17 సంవత్సరాలు 15 రోజుల సర్వీస్ పూర్తి చేసుకొని పదవి విమరణ చేసినారు. సుబ్బారావు తన విధులు చక్కగా నిర్వర్తిస్తూ తోటి వారితో మంచిగా స్నేహభావంతో మెలుగుతూ తన వృత్తిలో రాణించుకోకపోయినా తన కుటుంబ బాధ్యతలు కూడా చక్కగా నేర్పించుకున్నారు. ఉన్న మట్ల సుబ్బారావు తల్లిదండ్రులు లేటు పుల్లయ్య గంగమ్మ భార్య కెంపు రత్నం ముగ్గురు కుమారులు వారి యొక్క కుటుంబ సభ్యులు ఉన్న మట్ల సుబ్బారావు ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సంప్రదించాలని ఆయన తన శేష జీవితం తన కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపవలనని ఆ భగవంతుని కోరుకుంటున్నామని సీనియర్ సెక్యూరిటీ అధికారి అభిలాష్ ఆధ్వర్యంలో శు భాభినందనలతో అధికారులు సిబ్బంది ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్ కొత్తగూడెం ఏరియా శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ సింగరేణి అధికారులు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు డ్రైవర్లు గ్రామస్తులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దుకూరి సుమంత్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిక



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్తు హోథిరాం నాయక్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలంలో గుండెపుడి గ్రామ పంచాయితీ లో దుద్దుకూరి సుమంత్ ఆధ్వర్యంలో (బి ఆర్ ఎస్) పార్టీ నుండి పలు కుటుంబాలు కాంగ్రెస్ లో చేరికలో భాగంగా వారికి గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరావు,కొమ్మినేని కృష్ణమూర్తి,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య, వారికి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. పేదలకు ఉచిత కరెంటు,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డులు,ఉచిత బస్సు, రుణమాఫీ,వరికి బోనస్ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ అలాగే అభివృద్ధి చేస్తూ ముంఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నారు. కాబట్టి ప్రజలు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి,వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కి అండగా ఉండాలన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు, అదేవిధంగా మనతో కలిసి వచ్చే మిత్రపక్షాలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కళ్యాణపు నరేష్, జవ్వాది వీరయ్య,గోగుల వెంకటేశ్వర్లు,ఆనంగంటి ధనమయ్య,చింతకాయల శ్రీను,గాదె సురేష్,బోడ హరి బాబు,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట లో నామినేషన్ నమోదులను అకస్మాత్తుగా తనిఖీ చేసిన మెదక్ కలెక్టర్



**డిసెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిత తనిఖీ చేసినారు,

2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలు-2025లో నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

సోమవారం ఆయన చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయంలో నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ, రికార్డు నమోదు, సాంకేతిక సౌకర్యాలు, అభ్యర్థుల సౌకర్యాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ లో నామినేషన్ నమోదులు తేది, సమయం, క్రమ సంఖ్యను పరిశీలించారు. రెండో విడతకు మంగళవారం నామినేషన్ దాఖలు కోసం చివరి రోజుకావడంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రిటర్నింగ్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల వివరాలను తక్షణమే టి పోల్ లో అప్లోడ్ చేయాలని, అప్లోడ్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతీ దశను బాధ్యతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమాల్లో చేగుంట ఎంపీడీవో చెన్నారెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, ఎస్సై 2, బిఖ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ‘ మానే’పట్ల స్థానికులు సానుకూలం ...!

● వివాద రహితుడు, పట్టణ అభివృద్ధి కామకుడు...
● అన్ని వర్గాల ప్రజలకు హితుడు...
● మచ్చలేని ఉద్యమ నేత...
● వేలెత్తి చూపించలేని వైనం...
● అందుకే స్థానికులు ‘మానే’ వైపే....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,** భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు దాదాపు 12 ఏళ్ల తర్వాత జరుగుతుండటంతో స్థానికుల్లో హర్షాతిరేకం వ్యక్తం అవుతోంది. అయితే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ కూటమిగా ఏర్పడ్డాయి. సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరఫున బరిలో నిలిచిన మానే రామకృష్ణ పట్ల స్థానికులు సానుకూలంగా ఉన్నట్లు అవగతం అవుతోంది. వీఆర్వో గా గతంలో పనిచేసి ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి మానే రామకృష్ణ తెలంగాణ ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ తరఫున 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అనంతరం రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ రాకపోయినప్పటికీ పార్టీని మాత్రం వీడలేదు. పార్టీని అంటిపెట్టుకొని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సఫలీకృతులయ్యారు. భద్రాచలం పట్టణంలో మానేకు మంచి పేరే ఉంది. గిరిజనేతరులు ఈ పట్టణంలో అత్యధిక సంఖ్యలో ఉన్నారు. వీరందరికీ మానే నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉంది. అందరితోనూ కలిసి ఉండటం, ఎటువంటి రిమార్కు కూడా తనపై లేకపోవటం మానేకు ఈ ఎన్నికల్లో కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. మానే చక్కని వ్యక్తిత్వమే ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హంగు ఆర్భాటం లేకుండా మానే నడవడిక, జీవన విధానం స్థానికులను ఆకట్టుకుంటోంది. ఎటువంటి వివాదాల్లో కూడా మానే తలదూర్చలేదు. భద్రాచలం గ్రామ పంచాయతీ సర్పంచ్ కూర్చి మానేకే ఆనుతుందని, హుందా వస్తుందని పలువురు మానే వైపే చూస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో మానేకు సత్సంబంధాలు ఉండటం కూడా కలిసి వచ్చే అంశంగా పలువురు భావిస్తున్నారు. మానే రామకృష్ణ సర్పంచ్ గా గెలిస్తే పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దటం హాయ్ ఏమన్నా ప్రచారం స్థానికంగా జరుగుతోంది. రాజకీయాలకతీతంగా ‘మానే’ను గెలిపించుకోవడానికి పట్టణ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధంగా ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి అవగతం అవుతోంది

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



● 25 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్ర బృందం
● ఆనందోత్సవాల మధ్య సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,** బూర్గంపాడు మండలం , సారపాక లోని సెయింట్ తెరిసా పాఠశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు వేదికైంది . సెయింట్ తెరిసా పాఠశాలలో 1991 నుండి 2001 సంవత్సరం వరకు కలిసి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు .25 సంవత్సరాల తర్వాత ఆనందోత్సవాల మధ్య సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో కలుసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత ఇలా కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, పదవ తరగతి తర్వాత ఉన్నత చదువులు చదివి ఉద్యోగరీత్యా కొంతమంది వ్యాపార రీత్యా ,కొంతమంది వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారందరిని ఇక్కడ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలు జరపడం వలన మిత్రుల కష్టసుఖాలు తెలుసుకుని మేమున్నామ్మనే నమ్మకాన్ని అందరిలో కలిగించవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో 1991 నుండి 2001 వరకు చదివిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు

## అధికారం పార్టీకి కొమ్ము కాస్తున్న ఎన్నికల అధికారులు.

**బిఆర్ఎస్ పార్టీ ఆరోపణ.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,** భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల విషయంలో అధికార పార్టీకి స్థానిక ఎన్నికల అధికారులు కొమ్ముకాస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిబంధనలు అనుసరించి అనర్హుడైనప్పటికీ స్క్రూట్ నీలో అతని పేరు తొలగించకుండా అధికార పార్టీ వత్తిల్లకు ఎన్నికల అధికారులు తలవంచటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల నిబంధనలను ఎందుకు తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. ఇందుకు సంబంధించి ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరమని ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు తాము సహకరిస్తూ ఉంటే ఎన్నికల అధికారులు ఈ రకంగా అధికార పార్టీకి వత్తాసు పలకటం, అనర్హులను సమర్థించటం ప్రజాస్వామ్య వ్యవస్థలో సబబు కాదని ఆయన హితవు పలికారు. కాంగ్రెసు, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని డ్రామాలాడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు...

## మేడా భూషయ్య దశదిన కార్యక్రమానికి హాజరైన బానోత్ విజయభాయి



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హోథిరాం నాయక్ :** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ ఏన్కూరు మండలం లో మేడ భూషయ్య కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి

జూలూరుపాడు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్ తాత మేడ భూషయ్య ఇటీవల స్వర్గస్తులైనారు.

ఈరోజు వారి (దశదిన) పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన.

## బీజేపీ, టీడీపీ, జనసేన బలపరిచిన సర్పంచ్ నామినేషన్ రిజెక్షన్ పై ఆందోళన...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,** భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో బీజేపీ, టీడీపీ, జనసేన మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్ నామినేషన్ రద్దుపై మూడు పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి.

నామినేషన్ దాఖలు సమయంలో ఐటీ రిటర్నులు, ఆస్తి వివరాలు సహా అవసరమైన అన్ని పత్రాలు సమర్పించామని, అధికారులు కూడా “అన్ని సరిగా ఉన్నాయి” అని స్పష్టంగా తెలిపారని నాయకులు మీడియాకు వివరించారు. మూడు విడతల్లో అధికారులు ఏమైనా లోపాలు ఉన్నాయా అని అడిగినా “పూర్తిగా సరి” అని చెప్పిన తర్వాత, రాత్రి 8 గంటలకు అకస్మాత్తుగా మైక్ ద్వారా నామినేషన్ రిజెక్ట్ చేసినట్లు ప్రకటించారని తెలిపారు. ఈ అనూహ్య నిర్ణయం పై ఉన్నతాధికారులకు వెంటనే ఫిర్యాదు చేసినట్లు నాయకులు వెల్లడించారు.

ఈ ప్రెస్ మీట్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుంజా ధర్మారావు, టీడీపీ నేతలు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారామ్, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

- ఎయిడ్స్ పై అవగాహన ప్రతి వ్యక్తికి అవసరం
- ముఖ్య అతిథిగా జిల్లా వైద్య అధికారి డా. తుకారం రాథోడ్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 01,** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, దాక్కు సహకారంతో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య అధికారి డా. తుకారం రాథోడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవీ వంటి హెపటైటిస్–బి, హెపటైటిస్–సి కూడా రక్తం ద్వారా వ్యాపించే వ్యాధు లేనని,యువతలో డ్రగ్స్ వాడకం పెరగడం ఆందోళన కారణమని, వివాహానికి ముందు జాతకాలు కాదని, హెచ్ఐవీ స్థితిని తెలుసుకోవడం ఎంతగానో అవసరమని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ హెచ్ఐవీ స్థితిని తెలుసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.అడిషనల్ రాజమల్లు, ఎస్ పి ఎల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మాట్లాడుతూ: ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ప్రతి వ్యక్తికి తప్పనిసరి అని, ఎవరి హెల్త్ వారు అన్న భావనతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు.డా. సైదులు మాట్లాడుతూ విద్యార్థుల్లో మొబైల్ ఫోన్ వినియోగం అధికంగా ఉన్న తరుణంలో, హెచ్ఐవీపై సరైన అవగాహన కలిగి చదువులో ఉన్నతస్థాయికి చేరాలని సూచించారు.ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డా. తేజస్విని మాట్లాడుతూ హెచ్ఐవీ సోకి చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సురక్షిత లైంగిక సంబంధాలు, సురక్షిత రక్త మార్పిడి, ఒకరు వాడిన సూదులు/సిరంజీలను మరొకరు వాడకూడదని, టాటూలు వేయించుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.హెచ్ఐవీ అంటుకునే వ్యాధి కాదని, ఇది అంటించుకునే వ్యాధి అని అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ 20 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.అదేవిధంగా అవగాహన బృందం తమ ప్రదర్శనతో ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ కార్యకలాపాల్లో సేవలందించిన వారికి మెమెంటోలు ప్రదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం హెచ్ ఓ డా. సైదులు, రెండవ క్లాసు అదనపు మెజిస్ట్రేట్ . రాజమల్లు బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ .లక్కినేని సత్యనారాయణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్, ఆర్ట్ మెడికల్ కాలేజ్ డాక్టర్ .తేజస్విని, టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డా. పుల్లారెడ్డి, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.మధువరన్, వైద్య సిబ్బంది, కాలేజీ సిబ్బంది, కళా జాతర బృందం, ఎలక్ట్రానిక్ మెడికల్ ,ఎస్ఎస్ కె ,డీసీఆర్సీ సిబ్బంది, ఎన్జీఓ ఎస్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేస్తా..


- అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మూడు రోజుల నిరాహార దీక్ష చేశా.
- నిధులు సాధించా.
- చిత్తశుద్ధి లేని పార్టీల వల్ల పనులు నిలిచిపోయాయి.
- అవకాశం ఇవ్వండి, నిర్మాణం పూర్తి చేసి చూపిస్తా..
- సర్పంచ్ అభ్యర్థి
- పూనెం ప్రదీప్ కుమార్ హామీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,** భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ నందు గత 25 సంవత్సరాల నుండి ఎటువంటి పురోగతి లేకుండా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ఒక్క సంవత్సరంలోపు పూర్తి చేసి భద్రాచలం ప్రజలకు అందజేస్తానని భద్రాచలం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. సుమారు 25 సంవత్సరాల క్రితం నుండి ఖాళీగా ఉన్న స్థలంలో సున్నం రాజయ్య భద్రాచలం శాసనసభ్యులుగా ఉన్న సమయంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు మూడు రోజులు నేను, అల్లాడి పౌల్ రాజు, కొంతమంది మిత్రులం కలిసి నిరాహార దీక్ష చేసి సున్నం రాజయ్యకు వినతిపత్రం అందించడం జరిగిందని, దానికి స్పందించిన సున్నం రాజయ్య అసెంబ్లీలో ప్రస్తావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం అండ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. అప్పటినుండి అనేక ఆటుపోట్ల మధ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయి ఉండడం బాధాకరమన్నారు. అనేక మంది అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ భవన్ ను పూర్తి చేయమని ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో నాకు ఓటు వేసి గెలిపించినట్లయితే ఒక సంవత్సరం లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని ఆయన హామీ ఇచ్చారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చిత్తశుద్ధి తో వ్యవహరించకపోవడంతోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా ఉండి భారతరత్న, బాబాసాహెబ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవమానం కలిగేలా ఉందన్నారు. ఓటు వేయండి. ఒక్క అవకాశం ఇవ్వండి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మీకు అందుబాటులోకి తీసుకువచ్చి అతి తక్కువ ఖర్చులో అన్ని కార్యక్రమాలు నిర్వహించు కునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.

## చారిత్రాత్మక ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సావాని తరలిరావాలి...

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవం...
- ప్రారంభ ఏర్పాట్లను పూర్తిచేశాం...
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01:** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రాంతంలో నూతనంగా స్థాపించబడుతున్న చారిత్రాత్మక డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలిరావాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సోమవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 2న జరిగే యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటుండగా రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జిల్లా ఇన్ చార్జ మినిస్టర్ వాకిటి శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరామ్ నాయక్, ఉమ్మడి జిల్లాల శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు కూనంనేని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని కూనంనేని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూనంనేని ప్రజలకు పిలుపునిచ్చారు.

## సర్పంచ్ నామినేషన్ల జోరు సిద్ధంగా ఉన్న అధికారులు...




**డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బందోబస్తు...**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 01,** చుంచుపల్లి మండలం విద్యానగర్ క్లస్టర్ బాబు క్యాంప్ క్లస్టర్ రుద్రంపూర్ క్లస్టర్ పెనగడప క్లస్టర్ త్రీ ఇంక్లైన్ క్లస్టర్ లలో జోరుగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు. సర్పంచ్ ఎన్నికలు పురస్కరించుకొని డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసులు ఈ సందర్భంగా రుద్రంపూర్ క్లస్టర్ పెనగడప క్లస్టర్ రింగ్ క్లీన్ క్లస్టర్లలో సర్పంచ్ అభ్యర్థులు వార్డు నెంబర్లు వివిధ పార్టీల వారు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. విద్యానగర్ క్లస్టర్ లో విద్యానగర్ కాలనీ చుంచుపల్లి నందు తండ వెంకటేశ్వర కాలనీ బాబు క్యాంప్ క్లస్టర్ లో బాబు క్యాంప్ ఎన్ కె నగర్ (బాధావత్ తండా) రామాంజనేయ కాలనీ రుద్రంపూర్ క్లస్టర్లో గౌతమ్ పూర్ రుద్రంపూర్ ధన్బాద్ ఉండగా పెనగడప క్లస్టర్లు రాంపురం అంబేద్కర్ నగర్ వెంకటేష్ గాని పెనగడప ఉన్నాయి అదేవిధంగా త్రీక్లైన్ క్లస్టర్లు త్రీ ఇంక్లైన్ పెనుబల్లి ప్రశాంత్ నగర్. ఫోర్ ఇంక్లైన్ లలో నామినేషన్లు దాఖలు అయినాయి రుద్రంపూర్ క్లస్టర్ లో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినారు. వార్డు నెంబర్లుగా పలువురు అభ్యర్థులు నామినేషన్ వేసినారు. పెనుగడప క్లస్టర్లు సర్పంచ్ అభ్యర్థులు వార్డు నెంబర్లు నామినేషన్లు దాఖలు అయినాయి మండలంలో ఉన్న అన్ని క్లస్టర్లు సర్పంచ్ అభ్యర్థులు వార్డు నెంబర్లు వివిధ పార్టీల వారు నామినేషన్లు దాఖలు చేసినారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ పంచాయతీ సెక్రటరీ నరేందర్ గౌతంపూర్ సెక్రటరీ షర్మిల ధన్బాద్ సెక్రటరీ పెనగడప సెక్రెటరీ హనుమంతు వివిధ పంచాయతీ సెక్రటరీలు ఎన్నికల సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో తొలి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వ విద్యాలయం ప్రజలకు అంకితం.

- చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబరు 01,** డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. రేపు జరగనున్న ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం ఉండకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు.దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయి. డిసెంబర్ 2 మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది. మౌలిక సదుపాయాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దిన యూనివర్సిటీ ప్రాంగణం ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచింది.కొత్తగూడెం ప్రాంతం విస్తారంగా కలిగిన బొగ్గు గనులు, ఖనిజ వనరులు, భూమి అంతర్గత నిర్మాణాలకు సంబంధించిన విశిష్టతల నేపథ్యంలో, గతంలో స్థాపించబడిన మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఆధునిక భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ఈ విద్యాసంస్థ ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులతో పాటు దేశమంతటా ఉన్న విద్యార్థులకు అత్యున్నత శాస్త్రీయ పరిశోధనా అవకాశాలను అందించనుంది. జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వంటి కీలక విభాగాలతో కూడిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి.



వీటి ద్వారా ఖనిజ అన్వేషణ, భూకంప శాస్త్రం, హైడ్రోజియాలజీ, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విద్యార్థులు ప్రామాణిక జ్ఞానం, ఆధునిక పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుంది.కోల్ మైన్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రాంత ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూకంప విశ్లేషణ, వరదల అధ్యయనం, భూగర్భ జలాల పరిశోధన, ఖనిజ సంపద అన్వేషణకు శాస్త్రీయ వేదికగా ఈ విశ్వవిద్యాలయం నిలవనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం స్థాపన తెలంగాణ విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. ఈ ప్రాంత భౌగోళిక ప్రత్యేకతలు, ఖనిజ సంపద, పర్యావరణ వైవిధ్యం భూవిజ్ఞాన రంగానికి అమూల్యమైన వనరు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు శాస్త్రీయ ప్రపంచంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని తెలిపారు. భూగర్భ జలాలు, ఖనిజ సంపద నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక రంగాలకు నిపుణులను తీర్చిదిద్దడంలో ఈ వర్సిటీ కేంద్ర పాత్ర పోషిస్తుంది అని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ శాస్త్రీయ అభివృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని రాసే చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ పరిశీలన లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు.

ఎస్పీ రోహిత్ రాజు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 01,**

పాల్వంచ, నవభారత్ లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలు నందు పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.అదనపు ఎస్పీ–01, డీఎస్పీ–05,సిఐలు–30,ఎస్సైలు–62,ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు –300,హెూమ్గార్డ్స్–160 మరియు 07 స్పెషల్ పార్టీలు,02 ఏఆర్ ప్లాటున్స్ మొత్తం 900 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.సీఎం గారి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును 15 సెక్టార్లుగా విభజించి,ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు. ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఎస్పీ అన్నారు.తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ సూచించారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 1.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామ ప్రజలు తనను ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని మండల పరిధిలోని లోతుకుంట గ్రామ సర్పంచి అభ్యర్థిగా సంకబుడ్డి శ్రీను నామినేషన్ దాఖలు చేసినారు . వలిగొండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ దగ్గర నామినేషన్ దాఖలు చేసి ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పైన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో లోతుకుంట గ్రామ శాఖ ఆధ్వర్యంలో కృత నిశ్చయంతో రాజీలేని అభివృద్ధి చేసి చూపిస్తానని లోతుకుంట గ్రామ ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఆయనతోపాటు వార్డు నెంబర్లు నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పంట అవశేషాలు తగలబెట్ట వద్దు

● జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య



వందనం గ్రామంలో రైతులకు పంట అవశేషాలు తగలబెట్టవద్దు అని జిల్లా వ్యవసాయ అధికారి ధనసారి పుల్లయ్య అవగాహన కల్పించడం జరిగింది. భూముల్లో మేలు చేసే సూక్ష్మ క్రిములు లక్షల సంఖ్య లో ఉంటాయని, అవి ఉండటం వలన భూమిలో సేంద్రీయ పదార్థం ఏర్పడుతుందని ఒకవేళ భూముల్లో అవశేషాలు తగలబెట్టినట్లయితే సూక్ష్మ జీవులు చనిపోయి భూమి నిస్సారం అవుతుందని తెలిపారు. రైతులు రోటావేటర్ ద్వారా అవశేషాలు కలియ దున్ని నీరు పెట్టి సూపర్ %జూప్త్రశీంజూప్త్రఞ్వ% చల్లితే అవశేషాలు మురిగి ఎరువు తయారవుతుంది అని తెలిపారు. రైతు అవసరం అయినంత మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు. ఈ సమావేశం లో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస, వ్యవసాయ విస్తరణ అధికారి ఆయేషా మరియు రైతులు పాల్గొన్నారు.

# నాగులవంచ గ్రామ సర్పంచ్ పదవికి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా కంభం మౌనిక నామినేషన్...



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున కంభం మౌనిక అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేయడం సందర్భంగా భారీగా గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు హాజరై ఆమెకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అభ్యర్థి కంభం మౌనిక మాట్లాడుతూ నాకు వైయస్ జగన్మోహన్ రెడ్డి పట్ల చిన్ననాటి నుంచే ఎంతో అభిమానం ఉంది ఆ అభిమానంతోనే సర్పంచ్ గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నానని ఆమె తెలియజేయడం జరిగింది. ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. జగన్ చేపట్టిన సంక్షేమ పథకాల మాదిరిగా గ్రామంలో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి కృషి చేస్తాను అని, అనేక సంక్షేమ పథకాలతో నాగులంచ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని, ఛాయ శక్తుల పనిచేయటానికి సిద్ధంగా ఉంటానని, ఈ ఎన్నికలలో మీ యొక్క అమూల్యమైన ఓటును నాకు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని మౌనిక వివరించడం జరిగింది. ఈ నామినేషన్ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు. గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, పార్టీ నాయకులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చేగుంట సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన,

సంద్రుగు స్రవంతి సతీష్



నవంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని వారు కోరుతూ, సోమవారం నాడు సర్పంచ్ రిజర్వేషన్లలో భాగంగా బిసి మహిళా రిజర్వ్ స్థానం కావడంతో, సర్పంచ్ అభ్యర్థిగా చేగుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రుగు సతీష్ సతీమణి, సంద్రుగు స్రవంతి సతీష్, సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా, మాట్లాడుతూ నన్ను చేగుంట సర్పంచ్ గా, గెలిపిస్తే దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో చేగుంట అభివృద్ధికోసం కృషి చేస్తాను చేగుంట పట్టణాన్ని అభివృద్ధి చేయాలి అంటే కష్టపడే వ్యక్తి కావాలి కాబట్టి, నన్ను గెలిపిస్తే ప్రజల సంక్షేమం కోసం పాటుపడతాను, ప్రతి వ్యక్తీ సమస్యను నాసమస్యగా తీసుకొని పరిష్కరిస్తారని, సమాజ సేవకురాలుగా ప్రజలతో మమేకమై నీతి నిజాయితీతో పనిచేసి చేగుంట పట్టణాన్ని అభివృద్ధి చేసిచూపిస్త అని హామీ ఇస్తు చేగుంట ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తానని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో, చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్, చేగుంట మాజీ పిఏసీఎస్ చైర్మన్ సంద్రగు స్వామి, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, అవసుల బ్రహ్మం, సిద్ది రెడ్డి, సోమ పెద్ద వెంకటేష్, సంద్రగు రవి, రాజు, రమేష్, చేగుంట ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# బీజేపీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన షబ్నవీసు నరసింహ రావు పంతులు



సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:బీజేపీ ఆత్మకూర్ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు షబ్నవీసు నరసింహ రావు పంతులు గారు ప్రజా పాలనకు ఆకర్షితులై, ఆత్మకూరు మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు తమ పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులు మరియు ప్రజా సేవకు ఆకర్షితులై, సీపీఐ, సిపిఎం, టీడీపీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జన్నాయికోడె స్వప్న-నగేష్ గారికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ అభ్యర్థి జన్నాయికోడె స్వప్న-నగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది...ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య నాయకులు మురారిశెట్టి మల్లేశం, జన్నాయికోడె రామ లింగయ్య,దొంతరబోయిన భాస్కర్,కోరే మల్లేష్, కొంగరి పరుషరాములు,ఎలగందుల మహేష్, బోడ శ్రీను,కానుకుంట్ల ముత్తయ్య,గంధమల్ల రమేష్,తొండల అనిల్ కుమార్ గౌడ్, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్యా గౌడ్

సి.కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ : ఆత్మకూరు (ఎం) సోమవారం పరిధిలో పల్లెర్ల గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలకు బి ఆర్ ఎస్ పార్టీ సర్వ సిద్ధమైన పోరు చూపిస్తుంది. బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్యా గౌడ్ గడపగడప తిరిగి ప్రజల బాగోగులు, తెలుసుకుంటూ ప్రచారం చేస్తున్నారు. అనంతరం వెంకటమ్మ మల్లయ్యా మాట్లాడుతూ పల్లెర్ల ప్రజలకి ఎప్పుడు అందుబాటులో ఉంటానని ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి



ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తండ మంజుల నరసింహ గౌడ్ గడపగడపకు తిరిగి ప్రచారం





సికే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య సారధ్యంతో పల్లెర్ల గ్రామ బిజెపి సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తండ మంజుల నర్సింహా గౌడ్ గ్రామంలో ఎస్సీ కాలనీ కుమ్మరివాడలో గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు వస్తువుల రోషమ్మను ఓటు అడుగుతున్నా అభ్యర్థి రాబోయే గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ గ్రామంలో ప్రతి సమస్యలకు ముందుండి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా వార్డ్ మెంబర్ అభ్యర్థులు ఏలూరు వెంకటేశం లోడి బుచ్చమ్మ పొడుగు భార్గవి పెద్దగాని వెంకటయ్య లోడి మణికాంత్ ఎడ్ల జ్యోతి సంఘపాక రజిత నాయకులు సోలిపురం నర్సింహా రెడ్డి లోడి ఆనంద్ పొడుగు వెంకటేశం లోడి వెంకన్న సంఘపాక నర్సింహా యూత్ నాయకులు సంఘపాక నర్సింహా సతీష్ లోడి నరేష్ తండ గోపీనాథ్ కన్నెబోయిన రవి తిమ్మేటి మల్లేష్ కిరణ్ యూత్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్. గుప్తా.

సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ( ఎం) మండల పరిధిలో పల్లెర్ల గ్రామానికి చెందిన ఎస్.కె. జావిద్ పాషా వివాహాన్ని ఆత్మకూరు (ఎం) మండలంలో జె ఏ ఎస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ పెళ్ళికి హాజరైన మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్త నిండు మనసుతో సుఖ సంతోషాలతో ఉండాలి అని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి. సామాన ల్లారెడ్డి ఘర్ష కోట శ్రీనివాస్ వస్తుపుల ఎల్లయ్య వేములకొండ రవి సంఘపాకా రాజు సోలిపురం నరసింహారెడ్డి పెద్దగాని



వెంకన్న గౌడ్ తదితరులు. పాల్గొన్నారు.

# చేగుంట సర్పంచ్ అభ్యర్థి గా, మాసుల పుష్పలత శ్రీనివాస్



డిసెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండల కేంద్రంలో సోమవారం నాడు రెండవ విడత నామినేషన్లు జోరుగా జరుగుతున్నాయి. ఈ నామినేషన్ ప్రక్రియలో భాగంగా చేగుంట గ్రామం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీమతి మాసుల పుష్పలత శ్రీనివాస్ చేగుంట గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు తనకు ఆశీస్సులు అందివ్వాలని, సర్పంచ్ అభ్యర్థిగా సోమవారం నాడు నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఇంటి వద్ద నుంచి భారీ ఎత్తున టపాకాయలు కాలుస్తూ చేగుంట గ్రామంలోని శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాకు మీ ఆశీర్వాదంతో నన్ను గెలిపించండి నేను మీకు చేగుంట గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు. మంచి కార్యచరణతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా తను ముందు ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాసుల శ్రీనివాస్, దాసోజు కృష్ణమూర్తి, కట్ట జనార్ధన్, జలాల్పూర్ శంకర్, ముప్పిరి రవీందర్, చిట్టబోయిన రామచందర్, గడ్డమీద దేవేందర్, చిట్టబోయిన రఘుపతి, పెద్ద ముత్యాలు, చింతాల సిద్ధిరాములు తదితరులు అందరు పాల్గొన్నారు.

# గొంగిడి మహేందర్ రెడ్డి గారి సమక్షంలో ఆత్మకూర్ మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిక..

సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:ఈరోజు ఆత్మకూర్ (ఎం) మండలం, సింగారం గ్రామానికి చెందిన కొప్పుల నరేందర్ రెడ్డి, పంజాల నరేందర్, భూతరాజు సత్యనారాయణ గార్లు మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి గారు, కొప్పుల హరిధీప్ రెడ్డి గారు మరియు మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లగ్గని రమేష్, వల్లాల రాములు, సప్పిడి పురుషోత్తం, కొప్పుల ప్రకాశ్ రెడ్డి, బొల్లెపల్లి చందు తదితరులు పాల్గొన్నారు..



# వివాహ వేడుకల్లో వేడుకల్లో పాల్గొన్న లోడి అరవింద్ గౌడ్



సీకే న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : ఆత్మకూరు మండల పరిధిలో పల్లెర్ల గ్రామానికి చెందిన ఎస్.కె. జావిద్ పాషా వివాహాన్ని ఆత్మకూరు ఎం మండలంలో ఫంక్షన్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ పెళ్ళికి హాజరైన యూత్ నాయకులు లోడి అరవింద్ గౌడ్ నిండు మనసుతో సుఖ సంతోషాలతో ఉండాలి అని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మేడి స్వామి మౌర్య గుణవేణి మహేష్ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి రేముడాల మధు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిద్దాం గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదాం

ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్



సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:ఆత్మకూరు ఎం: అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిద్దాం గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములం అవుదాం అని మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గారి నాయకత్వంలో అర్హులైన ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ, అర్హులైన గృహా విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి చెందిన దేశాలతో పోటీగా తెలంగాణ రాష్ట్ర శాశ్వత అభివృద్ధి లక్ష్యంగా రైజింగ్ తెలంగాణ 2047 నినాదంతో ముందుకెళ్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం కు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మన ఆత్మకూరు మండలంలో అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో మన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ జెండాను ఎగిరేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి గారి నాయకత్వంలో గౌరవ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు శ్రీ బీర్ల అయిలయ్య గారి సారథ్యంలో మన గ్రామాల అభివృద్ధికి సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేసుకొని భవిష్యత్ కు దారులు వేసుకుందామని ఆత్మకూరు ఎం మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ కోరారు.

## మాధవధార స్వర్ణాంధ్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహణ





**విశాఖపట్నం, సి కె, న్యూస్ డిసెంబర్ 01:** ఉత్తర నియోజకవర్గం మాధవధార లోని స్వర్ణాంధ్ర కార్యాలయంలో ఈరోజు ప్రజా దర్బార్ ప్రజా వేదికను నిర్వహించారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పీ. విష్ణుకుమార్ రాజు సమస్యల పరిష్కారం పై అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజలు తెలిపిన మౌలిక వసతులు, హౌసింగ్, రోడ్లు, నీటి సమస్యలు, లైటింగ్, రెవెన్యూ సంబంధిత అంశాల పై విచారణ జరిపి, వాటిని సంబంధిత శాఖలకు వెంటనే పంపించి పరిష్కారం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జోనల్ కమిషనర్ శ్రీ రాము,
జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మావతి, జీవీఎంసీ వివిధ విభాగాల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వర్ణాంధ్ర కార్యాలయ సిబ్బంది
పాల్గొన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలే మాకు ప్రాధాన్యం. ఎవరి సమస్య అయినా ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ప్రజల వినతులను స్వయంగా స్వీకరించి, ప్రాధాన్యతా క్రమంలో వాటి పరిష్కారం కోసం శాఖాధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, మహిళాలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.




**పరవాడ, సి కె, న్యూస్ డిసెంబర్ 01:** మండలం లోని కన్నూరు గ్రామంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ విజయ కృష్ణన్ నేరుగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పరవాడ మండలం, కన్నూరు గ్రామంలో నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి శ్రావణ జోషిత్ అనే విభిన్న ప్రతిభావంతుడుకి దివ్యాంగుల పెన్షన్ కింద 6,000 రూపాయలు, ఎద్దు వరహాలమ్మ అనే లబ్ధిదారురాలుకి వితంతు పెన్షన్ కింద 4,000 రూపాయలు, ఇతర పెన్షన్లు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందజేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ పీ డి శచీదేవి, పరవాడ ఎమ్మార్వో నాగరాజు, ఎం.డి.వో షేక్ బేగం, పంచాయితీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరంగం రంగనాథ స్వామి కి పట్టువస్త్రాల సమర్పణ



**తిరుమల, సి కె, న్యూస్ డిసెంబర్ 01:** తమిళనాడు రాష్ట్రంలో ప్రముఖ వైష్ణవ క్షేత్ర మైన శ్రీరంగంలోని రంగనాథ స్వామి కి సోమవారం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్ కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకులు సుందర భట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టు వస్త్రాలను తల పై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను చైర్మన్ కు అందజేశారు. కైశిక ఏకాదశిని పురస్కరించుకుని 2006 వ సంవత్సరం నుంచి శ్రీరంగం ఆలయానికి టిటిడి పట్టు వస్త్రాలు సమర్పిస్తోంది. ప్రాచీన శ్రీవైష్ణవాలయాలతో ఆధ్యాత్మిక సంబంధాలను కొనసాగించేందుకు టిటిడి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### పోరాటాలతోనే హక్కులు సాధ్యం-

## జర్నలిస్టు చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**డిసెంబర్ (01) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**

జర్నలిస్టుల కరపత్రం విడుదల – నారాయణఖేడ్ నుండి భారీగా తరలిరావాలని పిలుపు

నారాయణఖేడ్: జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ, పోరాటాలతోనే హక్కులు సాధ్యమవుతాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%ఖఔజీ%) నాయకులు స్పష్టం చేశారు. %ఖఔజీ% రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన "చలో హైదరాబాద్" ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ గెస్ట్ హౌస్‌లో సంఘం నాయకులు విడుదల చేశారు.

?ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, ఖేడ్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ రాహూఫ్ సంయుక్తంగా మాట్లాడుతూ, "జర్నలిస్టులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోంది. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడటం తప్ప మరో మార్గం లేదు," అని అన్నారు.

?డిమాండ్ల సాధనకై ధర్నా:

%ఖఔజీ% రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, డిసెంబర్ 3వ తేదీన



రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి ఖేడ్ నియోజకవర్గంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుల నాయకత్వంలో జరిగే ఈ ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమానికి బలం చేకూర్చాలని కోరారు.

?ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు విటల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బి. రాములు, సంతోష్ చారి, కాశినాథ్ చారి, రాజ్ కుమార్, మమ్మద్ శభాష్, డి. రాములు, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన మెచ్చి కాంగ్రెస్ పార్టీ లో చేరిన రాజపేట బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు.




రాజపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రముఖ నాయకులు చింతల రవీందర్ ,చింతల దాసు, కోటయ్య, గార్లు వారితో పాటు సుమారు 40మంది అనుచరులు. బీర్ల అయిలయ్య గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

**సి కె, న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ లోకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు శ్రీ బీర్ల అయిలయ్య గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు..

ఇదే నేపథ్యంలో రాజపేట పట్టణానికి చెందిన చింతల రవీందర్ గారిని రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బీర్ల అయిలయ్య గారు ఎంపిక చేసారు.

## బొగ్గు లారీలు, ఫ్లయాష్ లారీల దూలి నుండి ప్రజలను కాపాడండి పల్లా గోవింద్




**పరవాడ, సి కె, న్యూస్ డిసెంబర్ 01:** బొగ్గు లారీలు ఫ్లయాష్ లారీల కాలుష్యం అరికట్టాలని, దాని నుంచి, పరవాడ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మండల పిజిఆర్ఎస్ లో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి పల్లా గోవింద్ మాట్లాడుతూ హిందూజా బొగ్గు లారీలు పరిమితికి మించి అధిక లోడలతో ప్రయాణించడం వలన తీవ్రమైన కాలుష్యం వెదజల్ల పడుతుందని, దీనికి తోడు ఎన్టిపిసి ఫ్లయాష్ లారీలు అధిక బరువు లోళ్ళతో ఏ విధమైన తార్పాలు కట్టకుండా ప్రయాణించడం వలన తీవ్రమైన ధూళి కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకొని అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరవాడ ఫార్మాసిటీ నుండి వెదజల్లుతున్న కాలుష్యానికి, బొగ్గు లారీలు కాలుష్యం, ఫ్లయాష్ లారీల కాలుష్యం తో ప్రజలు ఒక్కరి బిక్కిరి అవుతున్నారని అన్నారు. ఆర్టీవో, పోలీస్, రెవెన్యూ అధికారులు ఈ వాహనాల పై దాడులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఎత్తున ప్రజలు రోడ్డు ఎక్కే పరిస్థితి వస్తుంది అని పల్లా గోవింద్ తెలిపారు. వెంటనే బొగ్గు లారీల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బొగ్గు లారీల వల్ల ముఖ్యంగా విద్యార్థులు వ్యాపారస్తులు, రెండు చక్రాల వాహనదారులు కు బాగా ఇబ్బంది కలుగుతుంది అని, వెంటనే అధికారులు స్పందించి, ఈ యొక్క సమస్యకు పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నాము అని అన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పంచకర్ల

**పెందుర్తి, సి కె, న్యూస్ డిసెంబర్ 01:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. సోమవారం పెందుర్తి మండలం జీవీఎంసీ పరిధి 93 వార్డు, గొల్ల నారాయణ పురం గ్రామంలో స్థానిక కార్పొరేటర్ రాపర్తి కన్నా, జీవీఎంసీ జోన్ 8 జోనల్ కమిషనర్ శంకర్రావు ఆధ్వర్యంలో పెన్షన్ ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు, వితంతులకి, వికలాంగుల ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులను పరామర్శించి, వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సొమ్మును వారికి అందజేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాపర్తి శైలజ, వార్డు అధ్యక్షులు తమరాడ ఆదిబాబు, గంగ వరహాలు, వార్డు నాయకులు కోరుకొండ వరహాలు, నక్క సోమశేఖర్, శోభారాణి, బంటు సురేష్, మజ్జి సూరిబాబు, కర్రి పైడిరాజు, సేనాపతి వెంకటేష్, పల్లా రవి, పల్లా అప్పలరాజు, ఏఎంసి డైరెక్టర్ హైమావతి, లక్కీ గోవింద్, సీనియర్ నాయకులు పిల్ల జగన్మోహన్ పాత్రుడు, పిన్నింటి పార్వతి, తనకాల శ్రీనివాసరావు, రాపర్తి కిషోర్, దున్న రాము, చీర రాజు, మొదలగు పెందుర్తి మండలం జివిఎంసి 93 వ వార్డ్ ఉమ్మడి ఎన్ డి ఏ మహా కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రత్నాకర్




**అనకాపల్లి, సి కె, న్యూస్ డిసెంబర్ 01:** మండలం లోని మారేడుపూడి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం లోని పేదవారి అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ ఇంతకు ముందు ఇచ్చే 3,000 రూపాయల పెన్షన్ ను 4000 రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. వికలాంగులకు, వితంతువులకు, కిడ్నీ బాధిత రోగులకు కూడా పెన్షన్లను అందించడం జరుగుతున్నదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100% అమలుపరచారని వీటిలో భాగంగా తల్లికి వందనం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలో 15,000 రూపాయలు, మహిళలకు శ్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, రాష్ట్రానికి పారిశ్రామికవేత్తల నుంచి పెట్టుబడులు పెట్టించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. వీటి ద్వారా రాష్ట్రం లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొడ్డపాటి చిన్న రాజారావు, గొంద్రాల కన్నారావు, సాలాపు నాగేంద్ర, సాలపు ఈశ్వర రావు, ఈగల మహాలక్ష్మి నాయుడు, ఈగల వరహాలు, ఎర్ర రమణ, బాధపు రాంబాబు, సాలాపు మహేష్, సాలపూ చిన్నారావు, సెలపురెడ్డి హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానంలో తిరునక్షత్ర ఉత్సవములు ప్రారంభం



**సింహాచలం, సి కె, న్యూస్ డిసెంబర్ 01:** దేవస్థానంలో తిరుమంగై ఆళ్వార్ యొక్క తిరునక్షత్ర ఉత్సవములు ప్రారంభం అయినాయి. సోమవారం నుంచి ఐదు రోజులు పాటు రోజు ఉదయం గోవింద రాజ పెరుమాళ్ళని ఆస్థాన మండపములో వేంచేపు చేస్తారు, ఆళ్వార్లు కూడా వేయించేస్తారు. వారి సన్నిధిలో స్థానాచార్యులు వారు, నాలాయిర దివ్య ప్రబంధ అధ్యాపకులు, నారాయర దివ్య ప్రబంధాన్ని స్వామి, సన్నిధిలో వారు ఎదురుగా దానము చేస్తారు. ఈరోజు మొదలు ఐదు రోజుల వరకు తిరుమల యొక్క తిరునక్షత్ర ఉత్సవములు జరుగుతాయి.

# కోడిగుడ్లను రోజులో అసలు ఏ సమయంలో తింటే మంచిది..? ఉదయం, మధ్యాహ్నం లేదా రాత్రి..?



కోడిగుడ్లలో ఒక్క విటమిన్ సి తప్ప అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే కోడిగుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. రోజూ ఒక కోడిగుడ్డును తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తుంటారు. కోడిగుడ్లను రోజూ ఒకటి చొప్పున తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. కోడిగుడ్ల ద్వారా పూర్తి స్థాయిలో పోషకాలను పొందాలంటే వాటిని ఉడకబెట్టి తినడమే ఉత్తమమైన మార్గం అని కూడా సూచిస్తుంటారు. అయితే కోడిగుడ్లను తినడం వల్ల అనేక పోషకాలను పొంది పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. కానీ గుడ్లను రోజులో అసలు ఏ సమయంలో తినాలి, వీటిని ఉదయం, మధ్యాహ్నం లేదా సాయంత్రం.. ఏ సమయంలో తింటే మనకు ఎక్కువ పోషకాలు లభిస్తాయి, ఏ సమయంలో వాటిని తినడం వల్ల ఎక్కువ మేలు జరుగుతుంది..? అని చాలా మంది ఆలోచిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు సమాధానాలు చెబుతున్నారు.

**జింక్ అధికంగా..**

కోడిగుడ్లను ఉడికించేందుకు సాధారణంగా చాలా తక్కువ సమయం పడుతుంది. ఒక కోడిగుడ్డు పూర్తిగా హార్డ్ బాయిల్ అయ్యేందుకు సుమారుగా 10 నిమిషాల సమయం పడుతుంది. కనుక వీటిని చాలా త్వరగా ఉడికించవచ్చు. ఇక గుడ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా జింక్ అధికంగా ఉంటుంది. ఇది తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. జింక్ వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. వీర్యం ఉత్పత్తి అవుతుంది. శుక్ర కణాల కదలికలు సరిగ్గా ఉంటాయి. దీని వల్ల సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. కోడిగుడ్లలో ఉండే మెగ్నీషియం కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. కండరాల నొప్పులను తగ్గించి కండరాలకు బలం కలిగేలా చేస్తుంది. దీంతో కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

**శక్తి స్థాయిలకు..**

కోడిగుడ్లలో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. రక్తం వృద్ధి చెందేలా చూస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. అలాగే నీరసం, అలసట తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. కోడిగుడ్లను తినడం వల్ల ప్రోటీన్లను అధికంగా పొందవచ్చు. దీని వల్ల శరీరానికి శక్తి లభించి చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. బద్దకం తగ్గిపోతుంది. కోడిగుడ్లను తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

**ఎప్పుడు తినాలి..?**

ఇక కోడిగుడ్లను ఉదయం తినడం వల్ల ఎక్కువ లాభాలు ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ముఖ్యంగా ఉదయం వ్యాయామం చేసిన అనంతరం గుడ్లను తింటే శరీరానికి శక్తి లభించి యాక్టివ్‌గా ఉంటారు. రోజంతా చురుగ్గా పనిచేయగలుగుతారు. రోజంతా శారీరక శ్రమ చేసేవారు కూడా ఉదయం గుడ్లను తింటే మేలు జరుగుతుంది. ఎక్కువ సేపు పనిచేయగలుగుతారు. నీరసం, అలసట రాకుండా ఉంటాయి. అయితే కోడిగుడ్లను ఉడకబెట్టి తింటే ఎక్కువ మేలు జరుగుతుంది. ఇక శక్తి పెద్దగా అవసరం లేదని భావించేవారు గుడ్లను మధ్యాహ్నం ఉడకబెట్టి తినవచ్చు. అయితే కోడిగుడ్లను రాత్రి పూట తినకూడదు. తింటే శరీరంలో అనవసరంగా క్యాలరీలు, కొలెస్ట్రాల్ చేరుతాయి. ఇవి మనకు హాని చేస్తాయి. కనుక కోడిగుడ్లను ఉదయం లేదా మధ్యాహ్నం మాత్రమే తినాల్సి ఉంటుంది.

# శీతాకాలంలో రక్తపోటు పెరగకుండా ఈ 5 జాగ్రత్తలు తీసుకోండి.!



శీతాకాలంలో రక్తపోటు పెరగడం సాధారణం. ఎందుకంటే చల్లని వాతావరణం వల్ల రక్తనాళాలు సంకోచించి, గుండె రక్తాన్ని పంప్ చేయడానికి ఎక్కువ ఒత్తిడిని ఉపయోగించాల్సి వస్తుంది. వృద్ధులు, ఇప్పటికే అధిక రక్తపోటు ఉన్నవారు ఈ మార్పుల వల్ల గుండె జబ్బులు లేదా స్ట్రోక్ వంటి తీవ్రమైన సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. అందువల్ల, చలికాలంలో ఈ జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**వెచ్చని దుస్తులు ధరించండి**

శీతాకాలంలో వెచ్చని దుస్తులు ధరించడం ఆరోగ్యానికి చాలా మంచిది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. వెచ్చని దుస్తులు చలి కారణంగా రక్తనాళాలు కుంచించుకుపోవడాన్ని నిరోధించి, రక్త ప్రసరణ సక్రమంగా ఉండేలా చేస్తుంది. అందువల్ల, ఈ సీజన్‌లో వెచ్చని దుస్తులు ధరించడం ముఖ్యం.

**ఇండోర్ వాకింగ్, స్ట్రెచింగ్**

శీతాకాలంలో బయట ఉష్ణోగ్రతల కారణంగా వర్కవుట్ చేయడం కష్టం. అయితే, ఇంట్లోనే వాకింగ్, స్ట్రెచింగ్ చేయడం అలవాటు చేసుకోండి. ఇలా చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. తద్వారా రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

**తగినంత నీరు తాగండి**


శీతాకాలంలో దాహం వేయకపోయినా నీరు తాగడం చాలా ముఖ్యం, చల్లని వాతావరణంలో శరీరం నిర్జలీకరణానికి గురయ్యే అవకాశం ఉంది. నిర్జలీకరణం వల్ల తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. అలా కాకుండా, రోజు తగినంత నీరు తాగడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది.

**ఇంట్లో ఆహారం తినండి**

శీతాకాలంలో ప్రాసెస్ చేసిన ఆహారం తినాలని అనిపించడం సహజం. ఎందుకంటే చలి వాతావరణం శరీరం నుండి వెచ్చదనాన్ని కోరుకుంటుంది. అయితే, బయట ఫుడ్ తినడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ఇంట్లో వండిన తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలి. అంతేకాకుండా, ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారం అస్సలు తినకూడదు.

**రక్తపోటును క్రమం తప్పకుండా చెక్ చేసుకోండి**

శీతాకాలంలో రక్తపోటును క్రమం తప్పకుండా తనిఖీ చేయడం చాలా ముఖ్యం. మీ రక్తపోటును ఇంట్లో డిజిటల్ మానిటర్‌తో క్రమం తప్పకుండా చెక్ చేయండి. రీడింగ్‌లు ఎక్కువగా ఉంటే డాక్టర్‌ను సంప్రదించండి.



# గురక సమస్య తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందా..?

## అయితే ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!

ప్రస్తుతం చాలా మందిని గురక సమస్య ఇబ్బందులకు గురి చేస్తోంది. గతంలో కేవలం పురుషులు మాత్రమే అధికంగా గురక పెట్టేవారు. కానీ ఇప్పుడు స్త్రీలు కూడా ఈ సమస్యతో బాధపడుతున్నారు. అలాగే చిన్నారులు కూడా కొందరు ఈ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. అయితే గురక వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. అధిక బరువు ఉన్నవారికి, వెల్లకిలా పడుకునే వారికి, ఇంట్లో పొడి వాతావరణం ఉన్నా, పలు ఇతర కారణాల వల్ల కూడా చాలా మందికి గురక వస్తుంది. అయితే గురక సమస్య ప్రత్యేకంగా ఎందుకు వస్తుంది.. అన్న ప్రశ్నకు కారణాలు ఏమీ లేవు, ఇది కొందరికి కొంత కాలం వచ్చి తరువాత దానంతట అదే తగ్గుతుంది. కనుక గురకకు ప్రత్యేకమైన కారణాలు ఏవీ ఉండవనే చెప్పాలి. అయితే గురక సమస్య ఉన్నవారు దాన్ని తగ్గించుకునేందుకు అనేక తంటాలు పడుతుంటారు. కానీ కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తుంటే ఈ సమస్య నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు.

**హ్యుమిడిఫైర్‌తో..**

సాధారణంగా నిద్రించే గదిలో పొడి వాతావరణం ఉంటే అది గురకకు కారణం అవుతుంది. పొడి వాతావరణం వల్ల ముక్కు రంధ్రాలు, గొంతు ఎండిపోతాయి. తేమ తగ్గుతుంది. దీంతో గాలి సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా గాలి ఆగిపోయినట్లు అయి గురక వస్తుంది. అయితే గదిలో పొడి వాతావరణం వల్లే గురక సమస్య వస్తుంటే ఇందుకు హ్యుమిడిఫైర్ పరిష్కారం చూపిస్తుంది. మనకు ఇవి మార్కెట్ లో లభిస్తాయి. హ్యుమిడిఫైర్‌ను కొనుగోలు చేసి మీరు నిద్రించే గదిలో పెట్టాలి. దీని వల్ల గదిలో ఉండే పొడి వాతావరణం తగ్గుతుంది. తేమ పెరుగుతుంది. దీంతో ముక్కు రంధ్రాలు, గొంతు తేమగా మారుతాయి. ఫలితంగా గాలి సరఫరా సాఫీగా జరుగుతుంది. గురక రాకుండా ఉంటుంది. ఇలా గురక సమస్యకు హ్యుమిడిఫైర్‌తో చెక్ పెట్టవచ్చు.


**అధికంగా బరువు ఉంటే..**

ఇక గురక సమస్యకు అధిక బరువు కూడా కారణం అవుతుంది. కొందరు అధికంగా బరువు ఉండడం వల్ల శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. ఇది గురక వచ్చేలా చేస్తుంది. కనుక అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. అలాగే పొట్ట దగ్గర ఉండే కొవ్వును కరిగించుకుంటే కూడా మేలు చేస్తుంది. కొందరికి పొట్ట దగ్గరి కొవ్వు అధికంగా ఉండడం వల్ల కూడా గురక వస్తుంది. కనుక గురక తగ్గాలంటే ఈ కొవ్వును కూడా కరిగించాల్సి ఉంటుంది. దీంతో గురకను సులభంగా తగ్గించుకోవచ్చు. గురక సమస్య ఉన్నవారు రోజూ యోగా, ప్రాణాయామం వంటివి చేస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. వీటి వల్ల శ్వాసపై నియంత్రణ వస్తుంది. శ్వాస సరిగ్గా లభిస్తుంది. దీంతో గురక తగ్గుతుంది.

**ఈ చిట్కాలను పాటించాలి..**

గురక సమస్య ఉన్నవారికి పలు ఇంటి చిట్కాలు కూడా పనిచేస్తాయి. పై దవడను అలాగే ఉంచి కింది దవడను ముందుకు తేవాలి. అనంతరం 10 అంకెలు లెక్కబెట్టాలి. ఇలా రోజుకు 7 నుంచి 10 సార్లు చేస్తే గురక సమస్య తగ్గుతుంది. రాత్రి పూట ఇలా చేయాల్సి ఉంటుంది. అలాగే పలికేందుకు కష్టమైన పదాలను నిత్యం 10 నుంచి 20 సార్లు పలకాలి. దీంతో కూడా గురకను తగ్గించుకోవచ్చు. అదేవిధంగా నాలుకను బయటకు పెట్టి స్ట్రెయిట్‌గా ఉంచి కిందకు, పైకి, ఎడమకు, కుడికి తిప్పాలి. ఇలా రోజుకు 2 నుంచి 4 సార్లు చేస్తుంటే గురకను తగ్గించుకోవచ్చు. అలాగే పొగ తాగడం, మద్యం సేవిండం వంటి అలవాట్లు ఉన్నవారు మానేయాలి. వాటి వల్ల కూడా గురక వస్తుంది. ముఖ్యంగా నిద్రించడానికి ముందు ఈ రెండు పనులు అస్సలు చేయకూడదు. ఒక గ్లాస్ వేడి పాలలో కొద్దిగా పసుపు వేసి కలుపుకుని నిద్రించే ముందు తాగాలి. దీంతో గురక రాదు. అలాగే వెన్నను కొద్దిగా తీసుకుని వేడి చేయాలి. అందులోంచి రెండు చుక్కలను తీసి నిద్రించడానికి ముందు ముక్కు రంధ్రాల్లో వేయాలి. ఇలా రోజూ చేస్తుంటే గురక సమస్య పోతుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టేబుల్ స్పూన్ యాలకుల పొడిని వేసి బాగా కలిపి నిద్రించడానికి ముందు తాగాలి. దీని వల్ల కూడా గురక సమస్య తగ్గుతుంది. ఈ విధంగా పలు ఇంటి చిట్కాలను పాటిస్తుంటే గురక సులభంగా తగ్గిపోతుంది. హాయిగా నిద్ర పడుతుంది.

# పురుషుల్లో ఆండ్రోపాజ్.. ఈ సమస్య నుంచి ఎలా బయటపడ వచ్చంటే..?



మహిళల్లో మోనోపాజ్ దశ ఉన్నట్లే పురుషుల్లో సైతం ఒక దశ ఉంటుందన్న విషయం చాలా మందికి తెలియదు. అదే ఆండ్రోపాజ్. పురుషుల వయస్సు పెరిగే కొద్ది టెస్టోస్టెరాన్ స్థాయిలు తగ్గిపోతాయి. ఈ విషయంపై మగవారు ఎవరూ అంతగా మాట్లాడరు. కానీ దీనిని నిర్లక్ష్యం చేస్తే బాధపడతారని మగవారికి వైద్యులు సూచిస్తున్నారు.

**లైంగిక ఆసక్తి..**

ఆండ్రోపాజ్ ప్రారంభమైన తర్వాత.. తొలుత శరీరంపై దాని ప్రభావం పడుతుంది. ఎంత నిద్ర పోయినా.. ఏమి అనిపించదు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఫ్రెష్ అనిపించదు. గతంలో లాగా బాగా పని చేయలేరు. ఒక వేళ జిమ్‌కు వెళ్లినా.. ఆరోగ్యం మెరుగుపడటానికి కొంత సమయం పడుతుంది. అంతేకాకుండా కుటుంబంపైన లేదా లైంగిక ఆసక్తిపైన ఆసక్తి తగ్గుతుంది.

**కారణంగా లేకుండా కోపం, చిరాకు..**

తీవ్రంగా అలసిపోవడమే కాకుండా.. మనస్సు అస్థిరంగా ఉంటుంది. అకస్మాత్తుగా చిరాకు, విసుగు, నిరాశ పెరుగుతాయి. చాలా మంది పురుషులు ఈ బాధను వ్యక్తపరచ లేకపోతారు. నాదేం తప్పు అంటూ కుటుంబ సభ్యులను ఎదురు ప్రశ్నిస్తారు. ఈ తరహా వైఖరితో కుటుంబ సభ్యులనే కాదు.. బంధువుల మధ్య సంబంధాలు సైతం సన్నగిల్లుతాయి.

**వ్యర్థం అనే భావన..**

టెస్టోస్టెరాన్ స్థాయిలు పడిపోయినప్పుడు.. ఆత్మవిశ్వాసం సైతం తగ్గిపోతుంది. తన చేతుల్లో ఏమీ లేదని.. గతంలో లాగా తాను లేనని భావిస్తు ఉంటారు. దీనిని మిడ్ లైఫ్ సంక్షోభమని పేర్కొంటారు. ఈ దశలో సందేహాలు తలెత్తడం ప్రారంభమవుతుంది. దీనిని అస్థిర స్థితిగా చెబుతారు.

**కుటుంబంలో ఘర్షణలు..**

భర్త నిత్యం మౌనంగా.. కోపంగా ఉంటే భార్య ఏమనుకుంటుంది? ఆమె తప్పుగా భావించుకుంటుంది. ఆయన.. తనను ప్రేమించడం లేదని అనుకుంటుంది. కానీ అసలు విషయం ఏమిటంటే.. ఇది అతని తప్పు కాదు.. ఇది కేవలం హార్మోన్ల మాయాజాలం వల్ల ఇలా జరుగుతుంది. ఈ కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగా.. కుటుంబంలో అనవసరమైన ఘర్షణలకు కారణమవుతుంది.

**ఇది వ్యాధి కాదు..**

దీనిని దాచి పెట్టే బదులు.. దీనిపై బహిరంగంగా మాట్లాడాలి. మహిళల్లో మోనోపాజ్ ఉన్నట్లే పురుషుల్లో ఆండ్రోపాజ్ ఉంటుందని గమనించాలి. అదీకాక ఇది మీ వ్యక్తిగత వైఫల్యం కాదని.. అర్థం చేసుకుంటే సగానికి సగం టెన్షన్ తగ్గుతుంది. అందులో సిగ్గుపడాల్సిన అవసరం ఏ మాత్రం లేదనే విషయాన్ని గ్రహించాలి.

**పరిష్కార మార్గం..**

ఇలాంటి సమయంలో కుటుంబంలో మద్దతు.. మరి ముఖ్యంగా భార్య అవగాహన చాలా ముఖ్యమనే విషయాన్ని గ్రహించాలి. అవసరమనుకుంటే వైద్యుల కౌన్సెలింగ్ తీసుకోవాలి. తద్వారా మీ మనస్సు తెలికపడుతుంది. అలాగే ఇష్టమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. శుభ్రంగా నిద్ర పోవాలి. నడవడం లేదా వ్యాయామం చేయడం మరి ముఖ్యం. మీ జీవనశైలిని మార్చుకుంటే.. ఈ ఆండ్రోపాజ్ సమస్యను సులభంగా అధిగమించవచ్చు.



త్రిధా చౌదరి ఫ్యాషన్‌ని చాలా శ్రమ లేకుండా చేస్తుంది

# నీలి చీరలో మృణాల్ అందాల మాయ



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో 'సీత'గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్. తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయమైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్?గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్?లో దూసుకుపోతోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేసింది.రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్?గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది.

"దివాలీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్" అనే క్యాప్షన్?తో పండగ శోభను ముందే తీసుకొచ్చింది. ఆమె లుక్?కి, స్టైల్?కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు.మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్?తో ప్రారంభమైంది.'కుంకుమ్ భాగ్య' వంటి పాపులర్ సీరియల్స్?తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, 'సీతారామం' ఆమె కెరీర్?ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన 'హాయ్ నాన్న'తో మరో క్లాసిక్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది.ప్రస్తుతం మృణాల్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది.

హిందీలో 'పూజా మేరీ జాన్', 'సన్ ఆఫ్ సర్దార్ 2' వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్?లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్?ను క్రియేట్ చేసుకుంటోంది. ఆమె అందం, అభినయం, సినిమా సెలక్షన్ చూస్తుంటే ఇండస్ట్రీలో లాంగ్? ఇన్నింగ్స్ ఆడటం ఖాయమనిపిస్తోంది.

# రష్మిక ధాంపత్య జీవితం అందంగా..అద్భుతంగా!



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా ఇండస్ట్రీ కి అనుకోకుండా వచ్చింది. ఊహించని విధంగా పెద్ద స్టార్ అయింది. నటిగా పాన్ ఇండియాను ఏల్తుందని కనీసం కలలో కూడా అనుకుని ఉండదు. అలా రష్మిక కు ఊహించని జీవితాన్ని చిత్ర పరిశ్రమ అందించింది. ఇంకొన్నళ్ల పాటు రష్మిక కెరీర్ కు తిరుగుండదు. బాలీవుడ్ లో కూడా తాను అనుకున్నది సాధించగలదు. ఆ హైట్స్ కు ఈజీగా చేరగలదు. మరి ఊహించని సినిమా జీవితమే ఇంత అద్భుతంగా ఉందంటే? పెళ్లి.. ఆ తర్వాత ధాంపత్య జీవితాన్ని ఇంకెంత అందంగా నిర్మించుకుంటుంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు.

**వివాహం అనంతరం అద్భుతంగా:**

రష్మిక ఇప్పటికే లవ్ లో ఉంది. తెలుగు నటుడు విజయ్ దేవరకొండతో అమ్మడికి నిశ్చితార్థం కూడా జరిగింది. అయితే పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు? అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు. ఈ ఏడాది నవంబర్ తో ముహూర్తాలు ముగుస్తున్నాయి. ఆ తర్వాత మళ్లీ పెళ్లి ముహూర్తాలు ఫిబ్రవరి నుంచి మొదలవుతున్నాయి. మరి ఆ ముహూర్తానికి కానిచ్చేస్తారా? ఇంకా సమయం తీసుకుంటారా? అన్నది చూడాలి. అయితే పెళ్లి తర్వాత జీవితం మాత్రం రష్మిక ఎంతో అదందంగా..అద్భుంతగా ప్లాన్ చేసుకుంటుందని ఆమె మాటల్ని బట్టి తెలుస్తోంది.

**కుటుంబం కోసం సిద్దంగా:**

వివాహ బంధానికి తాను ఎంత ప్రాధాన్యత ఇస్తుందన్నది అమ్మడి మాటల్లో స్పష్టమవుతుంది. తాను ఇంకా తల్లిని కాలేదని...కానీ భవిష్యత్ లో పిల్లలు పుడతారని వారి కోసం ఇప్పటి నుంచే తాను ఓ ప్రణాళిక రెడీ చేసుకుని సిద్దమవుతున్నట్లు తెలిపింది. పిల్లలకు మంచి జీవితాన్ని ఇవ్వాలని...ఎదిగే క్రమంలో వారిని కంటికి రెప్పలా కాపాడుకునే ప్లాన్ తన వద్ద ఉన్నట్లు చెప్పుకొచ్చింది. రష్మిక ఫిట్ గా ఉంది..అందంగా ఉందని రోజు నెట్టింట చర్చ జరుగుతుంది. ఇదంతా కేవలం సినిమాల కోసమేనని అంతా అనుకుంటున్నారు.

**హబ్బీకి టెన్షన్ అవసరం లేదు:**

కానీ రష్మిక ఫిట్ గా ఉండటానికి మరో బలమైన కారణం ఆమె మాటల్లో బయట పడింది. పిల్లలు..కుటుంబ జీవితం కోసమే తాను శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉన్నట్లు చెప్పుకొచ్చింది. ఇప్పుడే ఇంత ప్లానింగ్ తో ఉంది అంటే? వివాహం అనంతరం కుటుంబ జీవితాన్ని రష్మిక ఇంకెంత అందంగా నిర్మించుకుంటుంది? అన్నది చెప్పాల్సిన పని లేదు. హబ్బీ బయట పనుల్లో ఎంత బిజీగా ఉన్నా? రష్మిక కూడా నటిగా ఎంత బిజీగా ఉన్నా? ఇంటి ఇల్లాలి బాధ్యతలు అంతే విధిగా నిర్వర్తించడానికి తానెప్పుడు సిద్దమే అన్నది ఆమె మాటల్లో స్పష్టమైంది.

